

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట, డిసెంబర్ 29: నేపాల్ దేశంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ఎల్బీనగర్‌కు చెందిన లాస్య, శరత్‌కళ్యాణ్ ఉత్తమ ప్రతిభ చాటారు. లాస్య బంగారు పథకం, శరత్‌కళ్యాణ్ సిల్వర్ పథకం సాధించారు. లాస్య, శరత్‌కళ్యాణ్ శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇద్దరు విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. నాయకులు సుంకోజు కృష్ణ మాచారి, నిష్కాంత్‌రెడ్డి, కోచ్ నందు, ఉమాశంకర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి



కందుకూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 29 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కొత్తూరు గేటు వద్ద శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిలకమర్రి నర్సింహ, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలి

మహేశ్వరం, డిసెంబర్ 29: ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి, మావురాల ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాత కరోళ్ల యశోద చంద్రయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరోళ్ల ప్రియాంక రాజేశ్, బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం, కందుకూరు మండలాల అధ్యక్షులు అంగోతు రాజునాయక్, జయేందర్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆనందం, శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు వట్టెల మల్లేశ్‌యాదవ్, నియోజకవర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, నాయకులు వర్కల యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

XIVవ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి కోర్టు విజయవాడ

F.C.O.P. No. 453/2023

Between:
Ramavath Thavurya Naik @ Tagore Naik ....Petitioner
And
Ramavath Priyanka Bai ...Respondent

పిటీషనర్ తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

To
రెస్పాండెంట్
Ramavath Priyanka Bai,
W/o. Ramavat Thavurya Naik @ Tagore Naik
D/o. M. Tirumala, Hindu, Aged about 26 Years, R/o. D.No.16-5, Adarsh Hills Near RN Reddy, TKR College, Meerpet, Hyderabad-500097 Telangana State.

ఈ పై నెంబరు దావాలో రెస్పాండెంట్ అయిన మీరు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు ఆర్డర్ వేసినారు. ది 08-01-2024న సదరు దావా వాయిదా అయి ఉన్నది. ఆ రోజు ఈ పై కోర్టులో మీరుగాని, మీ తరుపున ప్లీడరు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల ఈ దావా మీ పరోక్షములో జరుగును. వాయిదా 08-01-2024

Ramavath Thavurya Naik @ Tagore Naik ...పిటీషనర్

సం/- B. RANGAIAH, Advocate
విజయవాడ. సెల్: 9000477141

## దివ్యాంగులకు రగ్గులు పంపిణీ

ఎల్బీనగర్, డిసెంబర్ 29 : చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులకు, దివ్యాంగులకు శుక్రవారం విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణ రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అప్పజీ శ్రీనివాస్, రవికుమార్, సత్యనారాయణ, అరుణ్‌కుమార్, సుజాత, మురళీకృష్ణ, రామకృష్ణ, శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



దెబ్బడగూడలో దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న ఆర్డీవో సూరజ్‌కుమార్



ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఓ కేంద్రంలో దరఖాస్తులు చేసుకుంటున్న ప్రజలు

# అర్హులందరికీ దరఖాస్తులు ఇవ్వాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 29: అర్హులందరికీ ప్రజాపాలన దరఖాస్తులు అందజేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మహేశ్వరంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజాపాలన ఫారాలను కొంత మందికే అందజేయడంతో చాలా మంది ప్రజలు అయోమయానికి గురవుతున్నారని.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి అందజేయాలని డిమాండ్ చేశారు. కౌంటర్ల వద్ద అప్లికేషన్ల కొరతతో ప్రజలు నెట్ సెంటర్లను ఆశ్రయించడం జరుగుతుందని.. కౌంటర్ల వద్ద కన్నా మీసేవా, జిరాక్స్, నెట్ సెంటర్ల వద్దనే ప్రజలు అధికంగా ఉంటున్నారని తెలిపారు. ప్రజా పాలన ఫారాలు అందక జిరాక్స్, నెట్ సెంటర్ వారు రూ.50 నుంచి రూ.100కు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని తెలిపారు.

### సమస్యలను సరిదిద్దుతున్న అధికారులు

ఎల్బీనగర్ జోన్ బృందం, డిసెంబర్ 29: ప్రజాపాలన తొలిరోజు ఇబ్బందులను తొలగించే పనుల్లో అధికారులు నిమగ్నం అయ్యారు. ప్రజలు రెండో రోజు పెద్దఎత్తున కేంద్రాలకు వస్తుండటంతో ఆయా కేంద్రాల వద్ద రెండో రోజు ఏర్పాట్లు చేయడంలో జాగ్రత్త పడ్డారు. మొదటి రోజే దరఖాస్తు ఫారాల కొరతతో పాటు అధికారులు సమయానికి అందుబాటులో లేకపోవడం వంటి ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో రెండో రోజు ఆ సమస్య రాకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూడు సర్కిళ్ల పరిధిలోని 11 డివిజన్లలో ఒక్కో డివిజన్‌లో నాలుగు కేంద్రాల చొప్పున 44 కేంద్రాలను దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. శుక్రవారం దాదాపుగా ఎక్కువ కేంద్రాల్లో రద్దీ వాతవరణం కనిపించింది. ప్రధానంగా దరఖాస్తు ఫారాలను నింపి సలహాలు అందించేందుకు వలంటీర్లను కూడా ఆయా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచారు.

### రెండో రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

బడంగ్‌పేట, డిసెంబర్ 29: రెండో రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లు, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను కమిషనర్ సుమన్ రావుతో కలిసి ప్రత్యేక అధికారి రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



కోళ్లపడల్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ తాసీల్దార్ నవత, గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి, విద్యుత్ ఏఈ చక్రపాణి తదితరులు

### సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

మహేశ్వరం, డిసెంబర్ 29: సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని డిప్యూటీ తాసీల్దార్ నవత తెలిపారు. శుక్రవారం కోళ్లపడకల్‌లో ప్రజాపాలన దరఖాస్తులను విద్యుత్ ఏఈ చక్రపాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలం వ్యాప్తంగా నేడు 3722 ఫిర్యాదులు అందినాయని వెల్లడించారు. 28న 2258, 29వ తేదీలతో కలిపి మొత్తం ఇప్పటి వరకు 5980 దరఖాస్తులు అందినాయని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి పంపిన సందేశాన్ని ఆమె చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి, ఎంపీటీసీ హనుమగల్ల చంద్రయ్య, ఆర్ఐ పావని, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కందుకూరు, డిసెంబర్ 29 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆర్డీవో సూరజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం దెబ్బడగూడ గ్రామంలో సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డితో కలిసి దరఖాస్తు ఫారాలను అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ గోపాల్. కో-ఆప్షన్ మెంబర్ సులేమాన్, కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



దుబ్బచెర్ల గ్రామంలో ప్రాజాపాలన దరఖాస్తులను అందజేస్తున్న గ్రామ సర్పంచ్ స్లీవారెడ్డి

PUBLIC NOTICE

The General Public hereby informed that my clients Sri.V.P.Picheal Muthu Settiar S/o. Pettamn Settair and other 4 members Viz.. Smt.S.Parameshwari, Smt S.Rajalaxmi and Smt. Arumugam Shivaneshwaran Bhuvaneshwari and Smt.A.Revathi all are R/o. H.No.8-100/2/1 road No.7A, Dwarakapuram, Dilshuknagar, R.R Dist are the Husband and daughters of Smt.P.Vasantha W/o. V.P.Picheal Muthu Settiar and the said Smt.P.Vasantha died on 06.06.2017 leaving behind her the above persons as Legal Heir and Successors and she was having Immovable property on her name of House Bearing No. 1-9-134. Adm.225 Sq. Yards with construction situated at Kothapet Village. Uppal Mandal, Medchal Malkajgiri District vide Sale Deed Doc.No. 9133/1988 dated 08.12.1998 Regd at SRO Uppal and the original document was lost recently, having the knowledge about the same they searched in all the places but in vain to trace out the same and taking steps for lodging police complaint, this Public Notice issued in the interest of my clients that if the above document is found by anybody the same is to be handed over to my client/s or the undersigned without misusing the same, if any person/s in any manner Tamper or misused the above document they will be liable for prosecution.

Sd/- B.Madhusudhan Rao, Advocate
#402, Tirumala Towers, Judges Colony, Malakpet, Hyderabad - 36.
Ph: 90000 10001, 040-24551666

## ప్రజాపాలనపై అవగాహన కల్పించండి

మన్సూరాబాద్, డిసెంబర్ 29: నాగోల్ వార్డు కార్యాలయం, మన్సూరాబాద్ వార్డు కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ పథకం కార్యక్రమాన్ని శుక్రవారం ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఎల్బీనగర్ జోన్ సూపర్‌వైజరీ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాశ్ పరిశీలించారు. ప్రజాపాలన పథకాల కోసం కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సంయమనంతో మెలగాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, స్పెషల్ ఆఫీసర్ కులకర్ణి, హయత్‌నగర్ సర్కిల్ డీసీ రవీందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులకు సూచనలు చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఎల్బీనగర్ జోన్ సూపర్‌వైజరీ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాశ్

